సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం । 16 । అక్టోబర్ । 2025



చెకుముకి సైన్స్ సంబరాలు

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. 10లో ▸



ప్రమాదంలో పురోహితుడు మృతి

పాలకొల్లు – నరసాపురం రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిన్నూరుకు చెందిన పురోహితుడు శివకోటి అప్పారావు మృతిచెందారు. 10లో ▸



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రోలర్ స్కేటింగ్ హాకీ క్వాడ్ అండర్–12, అండర్–15 ఎంపికలు తణుకులో నిర్వహించారు. ఎంపికైన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. 10లో ▸

ఫార్మసీ.. ఏదీ అజమాయిషీ?

- మెడికల్ షాపులపై కొరవడిన నిఘా
- నిబంధనలకు నీళ్లొదులుతున్న వ్యాపారులు
- నిషేధిత, గడువు పూర్తయిన మందుల విక్రయాలు
- జీఎస్టీ తగ్గినా పాత స్టాకు పేరిట పాత ధరలకే అమ్మకాలు



సాక్షి, భీమవరం: మందుల షాపులపై అధికారుల అజమాయిషీ కొరవడింది. మత్తు మందులతో పాటు కాలం చెల్లిన వాటిని అమ్ముతూ ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న వైనం కొద్దినెలల క్రితం విజిలెన్స్ తనిఖీల్లో వెలుగు చూసింది. తాజాగా మందులపై కేంద్రం జీఎస్టీ తగ్గించినా పలుచోట్ల పాత స్టాకు పేరిట పాత ధరలకే అమ్మకాలు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో 1600 వరకు రిటైల్, 400 హోల్‌సేల్ మెడికల్ షాపులు ఉన్నాయి. వీటిద్వారా రోజుకు రూ.10 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్టు అంచనా. చాలా షాపుల్లో ఫార్మాసిస్టులు లేకుండానే అమ్మకాలు జరిగిపోతున్నాయి. కొందరు బీఫార్మసీ, ఎంఫార్మసీ చేసిన వారితో ఒప్పందం చేసుకుని వారి సర్టిఫికెట్లతో షాపులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుండె, సుగర్, క్యాన్సర్, న్యూరాలజీ తదితర కొన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు, ఫ్లూయిడ్స్, ఇంజక్షన్లు నిర్ణీత ఉష్ణోగ్రతల్లో మాత్రమే నిల్వ చేయాలి. కాగా ఎన్ని షాపుల్లో అందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయనేది ప్రశ్నార్థకమే.

కాలం చెల్లిన, నిషేధిత మందుల విక్రయాలు: పలుషాపుల్లో మత్తు కలిగించేవి, లైంగిక సామర్థ్యం పెంచేవి, గర్భస్రావానికి సంబంధించిన నిషేధిత మందులతో పాటు కాలం చెల్లిన మందుల విక్రయాలు అమ్మకాలు చేస్తున్నారు. కొద్దినెలల క్రితం విజిలెన్స్ అధికారులు తాడేపల్లిగూడెం, తణుకు, అత్తిలి తదితర చోట్ల తనిఖీల్లో ఈ తరహా నిషేధిత, కాలం చెల్లిన మందుల అమ్మకాలు చేస్తున్న విషయం వెలుగుచూసింది. వీటిపై పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుగుతున్నట్టు తెలుస్తోంది గడువు పూర్తయిన మందులకు స్టిక్కర్లు అతికించి అమ్మకాలు చేస్తున్నారు. పలు షాపులకు నిషేధిత మందులు సరఫరాపై అధికారులు వివరాలు సేకరించినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. జిల్లాలో ఔషధ నియంత్రణశాఖ అధికారులు ఉన్నా విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగితే తప్ప అక్రమాలు బయటపడకపోవడం గమనార్హం. లైంగిక సామర్థ్యాన్ని పెంచే మందుల వల్ల గుండె, ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుందని, హార్ట్‌అటాక్ వచ్చే ప్రమాదముందని వైద్యులు చెబుతున్నారు. గర్భస్రావం మందులు ఒక్కోసారి ప్రాణాల మీదుకు తెస్తాయని, మత్తు కలిగించే మందులతో నిద్రలేమి, నరాలకు సంబంధించిన సమస్యలు వస్తాయంటున్నారు.

జీఎస్టీ తగ్గినా..

మార్కెట్‌లో ఉన్న వస్తువుల ధరలు పెరగ్గానే తమ వద్ద ఉన్న పాత స్టాకుపై పెరిగిన ధరల స్టిక్కర్లు అతికించి ఆ మేరకు అమ్మకాలు చేసి లాభాలు ఆర్జిస్తుంటారు. ధరలు తగ్గినప్పుడు తమ వద్ద ఉన్న ఓల్డ్ స్టాక్ అయిపోయేవరకు వాటిపై ఉన్న ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తుంటారు. ప్రస్తుతం పలుచోట్ల ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వివిధ రకాల మందులు, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, కళ్లజోళ్లు, వ్యాధి నిర్ధారణ కిట్లుపై 12 శాతం ఉన్న జీఎస్టీని ఏడు శాతం మేర, మెడికల్ థర్మోమీటర్లు, మెడికల్ అనాలసిస్ పరికరాలపై 18 శాతం ఉన్న జీఎస్టీని 13 శాతం వరకు తగ్గించగా, 36 రకాల ప్రాణరక్షక, అరుదైన వ్యాధుల మందులపై 12 శాతం నుంచి 5 శాతం వరకు ఉన్న జీఎస్టీలను పూర్తిగా మినహాయింపునిచ్చారు. మందులపై భారీ తగ్గుదల అంటూ ఊరువాడా ప్రభుత్వం ప్రచారం చేస్తుండగా పాత స్టాకులు ఉండిపోయాయంటూ పలుచోట్ల పాత ధరలకే అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు అంటున్నారు. ఆల్రెడీ ఎమ్మార్పీపై పది నుంచి 15 శాతం వరకు తగ్గించి ఇవ్వడం ద్వారా జీఎస్టీ కంటే ఎక్కువే తగ్గిస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు సొంతంగా ఏర్పాటుచేసుకున్న మందుల షాపులతో పాటు కార్పొరేట్ సంస్థలకు చెందిన మెడికల్ షాపుల్లో చాలాచోట్ల ఇంకా ధరలు దిగిరావడం లేదని తెలుస్తోంది.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



జీఎస్టీ తగ్గిన మేరకు మందులు విక్రయించాలి. ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లా వ్యాప్తంగా 30 స్టాళ్లు ఏర్పాటుచేశాం. నిబంధనలు అమలయ్యేలా జిల్లా అంతటా తనిఖీలు చేస్తున్నాం. ఎక్కడైనా అధిక ధరలకు మందులు అమ్మకాలు చేస్తున్నా, నిషేధిత మందులు విక్రయిస్తున్నా ఫిర్యాదులు వస్తే వెంటనే తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

అబిద్ ఆలీషేక్,
జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారి, భీమవరం

నమ్మకం కలిగించాలి

కేరళ డీజీపీ ఆజాద్ చంద్రశేఖర్



కేరళ డీజీపీ రావాడ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వీరవాసరం: నిరాడంబర అధికారిగా ఉండటంతో పాటు ప్రజలకు నమ్మకం కలిగించడం పోలీసు బాధ్యత అని కేరళ డీజీపీ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. వీరవాసరానికి చెందిన ఆయనకు బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, కేరళ డీజీపీగా ఎదగడానికి ప్రధాన కారణం గురువులు, ఊరి ప్రజల ఆశీస్సులే కారణం అన్నారు. ఇదే ఊరిలో తనతో పాటు చదివిన ఎం.సుబ్బారెడ్డి, చికిలే సుధాకర్ ఆలిండియా సర్వీసులకు ఎంపికవడం, వివిధ రాష్ట్రాల్లో అత్యున్నత పదవుల్లో ఉండటంతో వీరవాసరం ఖ్యాతి దేశం మొత్తం తెలిసిందన్నారు. ఏదైనా సాధించాలంటే ఫిజికల్ ఎనర్జీ, మెంటల్ ఎనర్జీ, ఎమోషనల్ ఎనర్జీ, స్పిరిట్యువల్ ఎనర్జీ అనేవి ప్రధానంగా ఉండాలని, ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ కేరళ డీజీపీగా జిల్లా వాసి ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. జడ్జి వీరవల్లి గోపాలకృష్ణ, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, డీఎస్పీ కూనపరెడ్డి సత్యనారాయణ, రిటైర్డ్ డీఎస్పీ బోను అప్పాజీరావు, డిప్యూటీ కలెక్టర్ మద్దాల సత్యప్రభ, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవానీ, సర్పంచ్ చికిలే మంగతాయారు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భీమవరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

భీమవరం: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. వచ్చే నెల 3 నుంచి మున్సిపల్ కార్మికులు చేపట్టనున్న సమ్మె సన్నాహాల్లో భాగంగా బుధవారం భీమవరం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సమ్మె విరమణ సందర్భాల్లో ప్రభుత్వం కార్మికులకిచ్చిన హామీలు అమలు జరగడంలేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, జీఓ 151 అమలు కావడంలేదని దుయ్యబట్టారు. ఆప్కాస్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి రూ.36 వేలు కనీసం వేతనం, తడి, పొడి చెత్త, క్లీన్ అండ్ గ్రీన్ కార్మికులకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన, పదవీ విరమణ చేసిన అవుట్ సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, 12వ పీఆర్సీ ప్రకటించి 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల నిష్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

మోదీ రాష్ట్రాభివృద్ధికి ఏం చేశారు ?



ఆకివీడులో సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బలరామ్

ఆకివీడు: రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాభివృద్ధికి ఏం చేస్తారో చెప్పాలని, రాష్ట్రంలోని కూటమి నాయకులు మోదీని పొగడడం కాకుండా రాష్ట్రానికి నిధులు అడగాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల వల్ల రాష్ట్రంలో ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధానంగా గోదావరి జిల్లాల్లో ఆక్వా రైతులకు, వ్యవసాయ రైతులకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జీఎస్టీతో ఇప్పటికే రూ.60 లక్షల కోట్లు ముక్కుపిండి వసూలు చేశారని జీఎస్టీ తగ్గింపంటూ సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సబబని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రధాని ఎప్పుడు వచ్చినా ఒట్టి చేతులతోనే వస్తున్నారని ఈ పర్యటనలోనైనా రాష్ట్రాభివృద్ధికి నిధులు కేటాయింపుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జేఎస్‌వి గోపాలన్, కేతా గోపాలన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న ఉండి రైల్వే గేటు



ఉండి రైల్వే గేటు

ఉండి: ఐదు రోజుల అనంతరం ఉండి రైల్వే గేటు తెరుచుకుంది. ఉండిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జ్(ఆర్‌ఓబీ)పనుల నిమిత్తం జాతీయ రహదారిపై ఉన్న ఉండి రైల్వే గేటును ఈ నెల 10న మూసి వేశారు. 15వ తేదీ బుధవారం సాయంత్రం నుంచి గేటును తెరిచి రాకపోకలకు అనుమతించారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్‌లో విస్తృత కార్యక్రమాలు ప్రారంభించామని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ గోడ పత్రికను విడుదల చేశారు.

ప్రాణాలు తీస్తున్న నకిలీ మద్యం



ఆకివీడు ఎక్సైజ్ సర్కిల్ ఆఫీసు వద్ద ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహ రాజు, మహిళలు, నాయకులు

ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్

ఆకివీడు: నకిలీ మద్యం రాష్ట్రంలో ఏరులై పారుతోందని, ప్రభుత్వ కనుసన్నల్లోనే నకిలీ మద్యం తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ మద్యం తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం, స్పిరిట్, వేల సంఖ్యలో మద్యం బాటిళ్లు దొరకడం దారుణమన్నారు. కుటీర పరిశ్రమగా మద్యం తయారీని కూటమి ప్రతినిధులే చేపట్టడం దారుణమన్నారు. నకిలీ మద్యం తయారీ వల్ల వేల కుంటుంబాలు వీధిపాలవుతున్నాయన్నారు. నకిలీ మద్యం తయారీని అరికట్టకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. తొలుత ర్యాలీ నిర్వహించి నకిలీ మద్యం తయారీ అరికట్టాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, గుండా సుందర రామనాయుడు, జీ.ధనరాజు, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు గేదల అప్పారావు, దొడ్డి జగదీష్, ఎండీ. ఆలీ, ఎండీ.జక్కీ, గుండుగొలను సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకే రచ్చబండ

మాజీ మంత్రి కారుమూరి



రచ్చబండలో సంతకం చేసిన పత్రాలు చూపిస్తున్న మాజీ మంత్రి కారుమూరి, పార్టీ శ్రేణులు

తణుకు అర్బన్: పేద వర్గాల పిల్లలకు వైద్య విద్య చేరువ చేయాలని, వైద్య కళాశాలల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ప్రధాన ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢ సంకల్పంతో ఏర్పాటుచేసిన వైద్య కళాశాలలను చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టేలా ప్రైవేటీకరణ చేస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మండిపడ్డారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం తణుకు 3వ వార్డులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్యకళాశాలలపై ప్రజాభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్‌కు అందజేసి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని జగన్‌మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారని అన్నారు. చంద్రబాబు పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందకుండా మోకాలడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల ఇండస్ట్రీలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేకపోయారని, జగన్ ఐదేళ్లలో రెండేళ్లు కోవిడ్‌తో గడిచిపోయినా మిగిలిన మూడేళ్ల కాలంలో 17 కళాశాలల ఏర్పాటుకు సంకల్పించి 5 కళాశాలలు పూర్తిచేశారన్నారు. ఆరోగ్యానికి జగన్ ఎంతో ప్రాధాన్యతనిచ్చారని, ఆరోగ్యశ్రీని రూ. 25 లక్షలకు పెంచారని, ఉద్దానంలో తాగునీరు సరిగాలేక కిడ్నీలు పాడైపోతుంటే కిడ్నీ సెంటర్‌ను ఏర్పాటుచేశారని గుర్తుచేశారు.

అన్నీ నకిలీ మాయ

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఏది చూసినా నకిలీ అని భయమేసే పరిస్థితి ఉందని కారుమూరి ఎద్దేవా చేశారు. విద్య, వైద్యాన్ని భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ మూతపడిపోయి ప్రజలు ఉచిత వైద్యం కోసం అర్రులు చాచాల్సిన దుస్థితి ఏపీలో నెలకొందని విమర్శించారు. రచ్చబండ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం నుంచి మొదటి సంతకంగా మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చేశారు. అనంతరం స్థానిక మహిళలచే సంతకాలు పెట్టించారు. పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, పంచాయితీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, ఆర్గనేజేషన్ సెక్రటరీ యిండుగపల్లి బలరామకృష్ణ, పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు జల్లూరి జగదీష్, 3వ వార్డు నాయకులు చోడే గోపికృష్ణ, కరుటూరి రంగరావు, నామాల రామాంజనేయులు, శీలం త్రిమూర్తులు, చిట్టూరి రత్తయ్య, బొక్కా నాగరాజు, నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుపై ఉక్కుపాదం

- కేసుల పేరుతో కొనసాగుతున్న వేధింపుల పర్వం
- ఈ ఏడాది సాక్షి కార్యాలయం వద్ద కూటమి నేతల వరుస ఆందోళనలు
- ఆఫీసుకు నిప్పంటించిన వైనం
- వ్యతిరేక కథనాలు రాస్తే వేధింపుల పరంపర



ఏలూరు సాక్షి కార్యాలయంలో కంప్యూటర్లను ధ్వంసం చేసిన ఎమ్మెల్యే చింతమనేని అనుచరులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ప్రజల గొంతుగా నిలిచి ప్రశ్నిస్తే ప్రభుత్వానికి నచ్చదు.. ప్రతిపక్ష పాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను కూటమి అరాచకాలను వెలుగులోకి తెస్తే వేధింపులకు తెగబడుతున్నారు. కూటమి కొలువుదీరిన తరువాత వేధింపుల్లో జర్నలిస్టులు కూడా బలవుతున్నారు. తరుచూ కేసులు, దాడులు, దౌర్జన్యాలకు గురై హక్కుల కోసం నినదిస్తున్నా స్పందించని పరిస్థితి. ఈ ఏడాది కాలంలో పశ్చిమగోదావరి జిల్లాలో వరుస మూడు సంఘటనలు జరిగాయి. ఏలూరు సాక్షి కార్యాలయానికి నిప్పు పెట్టడం మొదలుకొని కార్యాలయం వద్ద యూనిట్ కార్యాలయం వద్ద నిరసన పేరుతో కూటమి నేతలు అలజడి సృష్టించారు. తాజాగా నెల్లూరు ఎడిషన్‌లో ప్రచురితమైన వార్తపై వేధింపులకు శ్రీకారం చుట్టారు. విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద, హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు హడావుడి చేసి నోటీసులు ఇవ్వాలంటూ హంగామా చేస్తున్నారు. గతంలో జిల్లాలో కూటమి నేతల మట్టి మాఫియాపై వరుస కథనాలు, మట్టి మాఫియాలో బలైన బాధితుల వివరాలతో స్పాట్ కథనాలు ప్రచురించడంపై కూటమి నేతలు తారాస్థాయిలో మండిపడ్డారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరగణంతో సాక్షి కార్యాలయం వద్దకు వచ్చి హడావుడి సృష్టించి మూడు గంటల పాటు కార్యాలయం వద్దనే వందలాది మందితో బైఠాయించారు. కొంతమంది అనుచరులు కార్యాలయంలోకి ప్రవేశించి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.



ఏలూరు సాక్షి కార్యాలయం ఎదురుగా ఫ్లకార్డులు తగలబెడుతున్న టీడీపీ మహిళా కార్యకర్తలు (ఫైల్)



సాక్షి కార్యాలయం వద్ద టీడీపీ మూకలు తగల పెట్టిన ఫర్నీచర్ (ఫైల్)

జూన్ మొదటివారంలో రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలపై టీడీపీ శ్రేణులు ప్రత్యక్ష దాడులకు తెగబడ్డారు. అన్ని యూనిట్ కార్యాలయాల వద్ద టీడీపీ శ్రేణులు వీరంగం సృష్టించడం, కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద నేమ్ బోర్డులు తొలగించడం వంటి ఘటనలకు పాల్పడ్డారు. తాడేపల్లిగూడెం యూనిట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి సాక్షి పత్రిక ప్రతులను దగ్ధం చేశారు. జూన్ 10న ఏలూరులోని సాక్షి కార్యాలయం వద్ద ఆందోళన ముసుగులో కార్యాలయం కింద భాగంలో ఉండే ఫర్నీచర్‌కు పెట్రోలు పోసి నిప్పంటించారు. ప్రశ్నించినప్పుడల్లా దాడులకు పాల్పడుతూనే ఉన్నారు.

సోషల్ మీడియా పోస్టులపైనా కేసులు

సోషల్ మీడియాపైనా వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి జిల్లాలో ఎవరైనా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలపై పోస్టులు పెడితే కేసుల పేరుతో హోరెత్తించారు. తణుకు మొదలుకొని నూజివీడు వరకు అనేక నియోజకవర్గాల్లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే మొదలైన కేసుల పరంపర కొన్నిచోట్ల నేటికీ కొనసాగుతూనే ఉంది. భీమడోలు, తణుకు, భీమవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, ఉంగుటూరు, కైకలూరు ఇలా అనేక ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి.

ఎడతెరపిలేని వర్షాలతో ఆందోళన

- ఈనిక, పాలు పోసుకునే దశలో వర్షం పడితే నష్టమేనంటున్న రైతన్నలు
- మానుపుండు తెగులు ఆశించే అవకాశం



వీరవాసరం ప్రాంతంలో ఈనిక దశలో సార్వా పైరు

భీమవరం: ఎడతెరపిలేని వర్షాలతో జిల్లాలోని వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని సార్వా పైరు వివిధ దశలో ఉండగా తాడేపల్లిగూడెం ప్రాంతంలో ఇప్పటికే ధాన్యం మాసూళ్లు ప్రారంభమయ్యాయి. మిగిలినచోట్ల వరిపైరు పొట్ట, ఈనిక, పాలుపోసుకునే దశలో ఉండగా భారీ వర్షాల కారణంగా గింజ గట్టి పడేదశలో ఉన్న పైరుపై మానుపండు తెగులు ఆశించే ప్రమాదముందని, ఈనిక దశలో ఉన్న పైరుపై వర్షం కారణంగా పుప్పొడి రాలిపోయి గింజలు తప్పలుగా మారి పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో సుమారు 2.18 లక్షల ఎకరాల్లో సార్వా వరి సాగుచేశారు. సీజన్ ప్రారంభంలో సక్రమంగా సాగునీరందరక ఇబ్బందులు పడ్డ రైతులకు పెట్టుబడి సమయంలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేయకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సివచ్చింది. ఎరువులు సక్రమంగా లభించక బ్లాక్ మార్కెట్‌లో కొనాల్సి వచ్చింది. ముందుగా నాట్లు వేసిన తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, గణపవరం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే మాసూళ్లు ప్రారంభంకాగా వర్షాలతో ధాన్యం తడిసి ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కొన్నిచోట్ల వరి పొట్ట దశ, ఈనిక, గింజలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. పొట్టదశలో ఉన్న పైరుకు వర్షం మంచిదే అయినప్పటికీ ఈనిక, పాలుపోసుకునే దశలో ఉన్న పైరుకు నష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనిక దశలో వర్షం పడితే పుప్పొడి రాలిపోయి గింజలు తప్పలుగా మారి ధాన్యం దిగుబడి తగ్గిపోతుందంటున్నారు. గింజలు పాలుపోసుకునే దశలో వర్షం కారణంగా మానుపండు తెగులు ఆశిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ సంస్థలో పదోన్నతులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు, భీమవరం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పలువురు జూనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పిస్తూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఏలూరు సర్కిల్ పరిధిలోని జంగారెడ్డిగూడెం ఓడీలో జేఏఓగా పని చేస్తున్న ఎస్.గౌరీనాథ్‌ను అసిస్టెంట్ అక్కౌంట్స్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పించి పెద్దాపురం విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి బదిలీ చేశారు. భీమవరం సర్కిల్ పరిధిలోని భీమవరం విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో జేఏఓగా పని చేస్తున్న జీవీవీఎస్ఎల్ సూర్యకుమారికి ఏఏఓగా పదోన్నతి కల్పిస్తూ తాడేపల్లిగూడెం విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి బదిలీ చేశారు. పాలకొల్లు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో జేఏఓగా పని చేస్తున్న హరిప్రియకు ఏఏఓగా పదోన్నతి కల్పిస్తూ అదే కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు.

రేషన్ సరఫరా అవకతవకలపై విచారణ



రేషన్ డిపోలో రికార్డులను పరిశీలిస్తున్న సివిల్ సప్లయిస్ డీటీ అన్నపూర్ణ

తాడేపల్లిగూడెం రూరల్: దండగర్ర రేషన్ డిపోలో రేషన్ సరఫరాలో అవకతవకలపై బుధవారం అధికారులు విచారణ చేపట్టారు. దండగర్ర రేషన్ డిపో నిర్వాహకుడు చిక్కాల అంబేడ్కర్ రేషన్ సక్రమంగా పంపిణీ చేయడం లేదని, అవకతవకలకు పాల్పడుతున్నాడని కార్డుదారుల నుంచి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సివిల్ సప్లయిస్ డీటీ అన్నపూర్ణ విచారణ చేశారు. రేషన్ డిపో వద్ద స్టాకు బోర్డు లేకపోవడం, కార్డుదారుల ఫిర్యాదుల మేరకు రేషన్‌డీలర్‌పై కేసు నమోదు చేస్తామని డీటీ అన్నపూర్ణ తెలిపారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే అధికారులకు సమాచారం ఇవ్వాలని, వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

తణుకు అర్బన్: పశ్చిమగోదావరి జిల్లా ఆర్ఎస్ఎఫ్ఐ, ఏపీఆర్ఎస్ఏ రోలర్ స్కేటింగ్ హాకీక్వాడ్, కేడెడ్ (అండర్ 12), సబ్ జూనియర్స్ (అండర్ 15) ఎంపికలు బుధవారం తణుకు మాంటిస్సోరీ స్కూలు రింక్‌లో నిర్వహించారు. ఈ ఎంపికల్లో 7గురు కేడెడ్ బాలురు, సబ్ జూనియర్ బాలురు 8 మంది ఎంపికైనట్లు అబ్జర్వర్ షేక్ ఖాసిం తెలిపారు. సానబోయిన స్నేహశ్రీ ఓపెన్ కేటగిరీలో ఎంపికైంది. వీరంతా వచ్చేనెల 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని వివరించారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు విద్యార్థులకు శిక్షణనిచ్చిన కోచ్ అరెకపూడి భార్గవ్‌ను అభినందించారు.

22న ఎస్ఆర్‌కేఆర్‌లో జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్



జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22వ తేదీన డిస్ట్రిక్ట్ యూత్ ఫెస్టివల్ సందర్భంగా జిల్లాస్థాయి ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళా, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, సెట్విల్ సీఈఓ కేఎస్ ప్రభాకరరావు తెలిపారు. బుధవారం కళాశాల మేనేజ్‌మెంట్ మీటింగ్ హాల్‌లో సైన్స్ మేళా, సైన్స్ ఎగ్జిబిషన్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎన్ గోపాలకృష్ణమూర్తి, ఎం సురేష్‌బాబు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌లో బహుమతులు పొందిన ప్రాజెక్టులను అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్ దిలీప్ చక్రవర్తి, సెట్విల్ అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు బీవీ రాజు



విష్ణు కళాశాల విద్యార్థుల రక్తదాన శిబిరం

భీమవరం: భీమవరం పట్టణంలోని విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ బీవీ రాజు జయంతి సందర్భంగా బుధవారం భీమవరం పరిసర ప్రాంతాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా బీవీ రాజు పాఠశాలలోని ప్రతిభ కనబర్చిన 20 మంది విద్యార్థులకు రూ.83 వేలు స్కాలర్‌షిప్‌లు అందించారు. భీమవరం, శృంగవృక్షంలోని లెప్రసీ రోగులకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని సెంట్‌మేరీస్ లెప్రసీ సెంటర్‌లోని ఎయిడ్స్, టీబీ, లెప్రసీ రోగులకు రూ.60 వేలు విలువైన మందులతోపాటు 250 మందికి బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. విష్ణు విద్యాసంస్థల విద్యార్థులు ఏఎస్ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్‌బ్యాంక్‌లో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు.

కిల్కారి సేవలను వినియోగించుకోవాలి

వీరవాసరం: కిల్కారి సేవల (చిన్నారి చిరునవ్వు)ను గర్భిణులు, బాలింతలు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ గీత బాయ్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్‌లో కిల్కారి సేవలపై ఆమె సమీక్ష నిర్వహించారు. కిల్కారి కాల్ ద్వారా వచ్చే ప్రతి సమాచారాన్ని గర్భిణులు, బాలింతలు పూర్తిగా వినేటట్లు చేయాలన్నారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్‌ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. గర్భిణీ అయినా 4 వ నెల మొదలు పుట్టిన బిడ్డకు ఏడాది వయసు వచ్చే వరకు కిల్కారి కాల్స్ వస్తాయని, తద్వారా తల్లీ బిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందజేస్తుందన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్లు గర్భిణీలు, బాలింతలకు కిల్కారి సేవలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారిణి డాక్టర్ సుధా లక్ష్మి, డీపీహెచ్ఎన్ఓ వెంకటరత్నం, డీసీఎం ఎన్.వెంకట స్వామి, కిల్కారి రీజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.రాజు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయసు పంచాయితీ మళ్లీ వాయిదా

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పరిమితిని యూజీసీ నిబంధనల మాదిరిగానే 62 నుంచి 65 ఏళ్లకు పెంచాలని కోరుతూ ఏపీ హైకోర్టులో వేసిన రిట్‌లపై విచారణ ఈ నెల 13న జరిగింది. కోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండానే ఈనెలమూడో వారానికి వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ అంశంతో ఉద్యాన వర్సిటీ వీసీ నియామక వ్యవహారం ముడిపడి ఉండటంతో, వర్సిటీలోని వీసీ కుర్చీ 45 రోజులుగా ఖాళీగానే ఉంది.

సాక్షి క్లాసిఫైడ్స్



LAND FOR SALE

■ ఫ్లాష్! ఫ్లాష్! వినుకొండ, పల్నాడు జిల్లాలో 133.33 గజాలు కేవలం 1,00,000/- మాత్రమే 300 ప్లాట్లు మాత్రమే కలవు. లిమిటెడ్ ఆఫర్ ఫోన్: 9133574455 [HA-4654]

WANTED PLOTS

■ ప్లాట్లు కొనబడును: హైదరాబాద్, పటాన్ చెరువు,పెద్దకంజర్ల గ్రామములో Sy.No. 120, 121 & 125 లలో ప్లాట్లు కొనబడును. Ph : 9951005666 చంద్రశేఖర్, Hyderabad. [SCA25008885]



■ పాలకొల్లులోని శ్రీదుర్గా జ్యూస్‌లో పనిచేయుటకు మాస్టర్లు కావలెను. రోజుకి 10గం॥డ్యూటీ, 700జీతం, రూమ్, భోజనం, ఫ్రీ. సంప్రదించండి :99494 39991. [SCA25008997]

■ కేర్ టేకర్స్, నర్సులు కావలెను. విజయవాడలో ప్రముఖ హోమ్‌కేర్ ఆఫీస్ కి ఇంటి వద్దనే ఉండి పెద్దవారిని చూసుకొనుటకు అనుభవంగల స్టాఫ్ కావలెను. ✆ 916083 5559, 99121 15559 [B-279]

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి
www.sakshi.com



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

18 నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు



సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో నారాయణ

భీమవరం: విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన, ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ దృక్పథాన్ని చెకుముకి సైన్స్ సంబరాలు పెంపొందిస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి ఇ నారాయణ అన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్‌ను బుధవారం డీఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది విద్యార్థులు సైన్స్ సంబరాల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్నబాబు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన పాఠశాల, నవంబర్ 1న మండల, నవంబర్ 23న జిల్లా స్థాయిలోను డిసెంబర్ 12,13,14 తేదీల్లో రాష్ట్రస్థాయిలోనూ చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ సత్యనారాయణ, డీసీఈబీ సెక్రటరీ జీవీవీ శ్రీనివాస్, కుమారస్వామి, జనవిజ్ఞానవేదిక గౌరవ సలహాదారు ప్రత్తి వీరాస్వామి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జామాను రామలక్ష్మణరావు, మల్లుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదవబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ బాలాజీ ఆక్వా ఫార్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ వర్రసపు రాజశేఖర, డోర్ నెం.8-76/1, రుద్ర కాలనీ, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501218. శ్రీ వర్రసపు రాజశేఖర, తండ్రి : జోసెఫ్, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. **డిమాండ్ నోటీసు తేది: 09-11-2022**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.09.11.2022 నాటికి రూ.1,45,10,949/- + తేది.10.11.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.15-10-2025 నాటికి రూ.1,53,02,757/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సుబ్బారాయుడు గుడి దగ్గర, డి.నెం.29-1-1, 2,4 వద్ద ఆర్.ఎస్. నెం.43/13లోని 252.07 చ॥గజాల స్థలం అందుగల క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: సత్యనారాయణ గారికి చెందినది. (రిజిస్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం.170/1983, తేది:19-01-1983 ప్రకారం) హద్దులు: తూర్పు: అన్నంబడి వెంకన్న నాయుడు గారి స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ సిమెంట్ వీధి రోడ్డు, దక్షిణం : మున్సిపల్ మెయిన్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.1,20,00,000/-	ధరావత్తు : రూ.12,00,000/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 06-11-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:16-10-2025 నుండి 05-11-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించబడినది.

గమనిక -2: ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నట్లో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికేటు బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తి మాత్రమే వర్తించును).

తేది:15-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

కంపెనీల చట్టం, 2013 క్రింద నమోదైన కంపెనీ అయిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలవబడుతూ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం అయినది మరియు NCLT Bench-II, చెన్నై, తేది.09.11.2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా రూపాంతరం చెందినది) మరియు ఆ తరువాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకునేందుకు అనుమతి పొందినది (కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది.30.11.2022) మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేసేందుకు ఆర్‌బిఐ వద్ద కూడా నమోదైనది మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్,డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002 వద్ద నమోదిత కార్యాలయాన్ని కలిగి ఉన్నది. బ్రాంచ్ : భీమవరం. (ఇక పై కంపెనీ / లెండర్‌గా సూచిస్తారు)

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణ సహాయాన్ని వినియోగించుకున్నారు. ఋణ సహాయాన్ని వినియోగించుకున్నప్పటికీ, ఋణగ్రహీతలు / హామీదారులు గడువు తేదీల ప్రకారం తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాల తిరిగి చెల్లింపులో పలుమార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది, దాని వలన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీల నాడు డిమాండ్ నోటీసులు జారీ చేసి, నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తం పై అంగీకరించిన రేటు వంతుల తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైన వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరారు.

చివరిగా తెలిపిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన దాని గురించి బహిరంగ పత్రికా ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
ఋణ ఖాతా నెం. BMVR2TF2309220008 1) పాలా అశోక్ కుమార్, తండ్రి : గోపాల స్వామి, డి.నెం: 14-14-51, [illegible] భీమవరం, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534201. 2) [illegible] కుమారి, తండ్రి : సత్యనారాయణ, డి.నెం: 16-12-10, [illegible] భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 3) [illegible] రాము, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.:13-26-24/1, [illegible] పేట, [illegible] దేవాలయం దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.	07-06-2024	22-09-2025
	ఋణ మొత్తం	బకాయి మొత్తం
	రూ. 20,00,000/-	తేది.16-09-2025 నాటికి రూ.24,41,887/- [illegible]

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] భీమవరం సబ్ - రిజిస్ట్రీ, [illegible] భీమవరం మండలం, భీమవరం మున్సిపాలిటీ, ప్రస్తుత వార్డ్ నెం.03, ఆర్.యస్.నెం.385/7, ఎ.0.03 1/4 సెంట్లు లేదా 155.69 చదరపు గజాల విస్తీర్ణం [illegible] డి.నెం.:16-12-10 [illegible].
హద్దులు మరియు కొలతలు: తూర్పు: 22.1 1/2 అడుగుల [illegible], పడమర : 21.6 అడుగుల ప్రభుత్వ స్థలం, దక్షిణం : 64 అడుగులు [illegible], ఉత్తరం : 64 అడుగులు [illegible].

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తింపనప్పుడు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా నోటీసులో రిఫర్ చేసిన అటువంటి సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
ఋణ ఖాతా నెం. BMVR2TF1802190001 1) పరమేశ్వర రావు తాళ్లపూడి, తండ్రి : తాళ్లపూడి దుర్గారావు, ఇంటి నెం.: 25-2-23, లెక్చరర్ వీధి, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, శ్రీరామపురం, భీమవరం, శివరావు పేట, పశ్చిమ గోదావరి జిల్లా-534202. 2) తాళ్లపూడి భాగ్య లక్ష్మి, భర్త : తాళ్లపూడి పరమేశ్వరరావు, ఇంటి నెం. : 25-2-23, లెక్చరర్ వీధి, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, శ్రీరామపురం, భీమవరం, శివరావు పేట, పశ్చిమ గోదావరి జిల్లా-534202. 3) ఐండి వెంకట పట్రాలు, తండ్రి : ఐండి నాగేశ్వరరావు, ఇంటి నెం.: 5-142, కోపల్లె పోస్ట్, కోపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా-534206.	07-10-2023	20-09-2025
	ఋణ మొత్తం	బకాయి మొత్తం
	రూ. 30,00,000/-	తేది.16-09-2025 నాటికి రూ.7,97,632/- (అక్షరాల ఏడు లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి సబ్ జిల్లా, ఉండి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, ఆర్.యస్.నెం.828/2, మొత్తం 0.78 సెంట్ల విస్తీర్ణంలో 0.20 సెంట్ల మెట్ట భూమి.
హద్దులు : తూర్పు: పాల చంటమ్మ గారి భూమి, దక్షిణం: ఎమ్.వి.సూర్యనారాయణ మూర్తి గారి భూమి, పడమర : పంట బోదె, ఉత్తరం: పుంత.

ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రోడ్డు ప్రమాదంలో పురోహితుడు మృతి



పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని పాలకొల్లు - నరసాపురం రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన శివకోటి అప్పారావు (65) బుధవారం తన ద్విచక్ర వాహనంపై నరసాపురం వెళ్లి పాలకొల్లు వస్తుండగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోకి వచ్చే సరికి వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అప్పారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు శివకోటి బాల సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు ఎస్సై జీజే ప్రసాద్ కేసు నమోదు చేశారు. వీఆర్వో సుబ్బారావు పంచనామా తయారు చేశారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
ఋణ ఖాతా నెం. BMVR2TF2301240002 1) సత్యవరపు శ్రీకాంత్, తండ్రి : సత్యవరపు వీర [illegible], డి.నెం:4-94, కొత్త పేట, భీమవరం మండలం, [illegible] దగ్గర, వెంప, పశ్చిమ గోదావరి జిల్లా-534207. 2) సత్యవరపు శాంతి, కేరాఫ్ సత్యవరపు శ్రీకాంత్, డి.నెం:4-94, కొత్త పేట, భీమవరం మండలం, వాటర్ ట్యాంక్ దగ్గర, వెంప, పశ్చిమ గోదావరి జిల్లా-534207. 3) కొండేటి వెంకట రామారావు, తండ్రి : కొండేటి వెంకటరావు, డి.నెం:1-108-1, [illegible] శ్రీ లక్ష్మీ నిలయం దగ్గర, [illegible] మండలం, [illegible] పశ్చిమ గోదావరి జిల్లా-534216.	07-09-2024	22-09-2025
	ఋణ మొత్తం	బకాయి మొత్తం
	రూ. 25,00,000/-	తేది.16-09-2025 నాటికి రూ.20,32,214/- (అక్షరాల ఇరవై లక్షల ముప్పై రెండు వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం [illegible] సబ్ జిల్లా, వెంప గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలలో ఆర్.యస్.నెం.318/12, 13, 14, 15 & 16 లలోని ఎ.0.89 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో 194 చదరపు గజాల విస్తీర్ణం లేదా 161.6 చదరపు మీటర్ల విస్తీర్ణంలో డి.నెం.4-94, [illegible] నెం.594లో గల ఆర్‌సిసి భవనములకు **హద్దులు : తూర్పు :** పంచాయతీ రోడ్డు, దక్షిణం : [illegible], పడమర : పంచాయతీ రోడ్డు, ఉత్తరం : [illegible] గారి స్థలం.

ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
ఋణ ఖాతా నెం. BMVR2TF2405240008 1) అడ్డ రమేష్, డి.నెం:6-15, [illegible] వీధి, రామాలయం దగ్గర, పాలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా -534210. 2) అడ్డ [illegible], భర్త : అడ్డ రమేష్, డి.నెం.: 6-15, [illegible] వీధి, రామాలయం దగ్గర, పాలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా-534210. 3) అడ్డ [illegible], తండ్రి : అడ్డ రమేష్, డి.నెం.6-15, [illegible] వీధి, రామాలయం దగ్గర, పాలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా -534210.	08-12-2024	22-09-2025
	ఋణ మొత్తం	బకాయి మొత్తం
	రూ. 20,00,000/-	తేది.16-09-2025 నాటికి రూ.27,21,351/- [illegible]

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్టర్ పరిధిలో, పాలకోడేరు మండలం, [illegible] సబ్ జిల్లా, పాలకోడేరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు [illegible]

ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది	డిమాండ్ నోటీసు తేది
ఋణ ఖాతా నెం. BMVR2TF2112280007 1) [illegible] వెంకటేశ్వర్లు, తండ్రి : [illegible], డి.నెం:8-36, [illegible], రామాలయం దగ్గర, ఉండి మండలం, మహదేవపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా-534199. 2) [illegible], భర్త : [illegible] వెంకటేశ్వర్లు, డి.నెం.8-36, [illegible], రామాలయం దగ్గర, ఉండి మండలం, మహదేవపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా-534199. 3) [illegible] శ్రీనివాస్, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.:3-77, కోపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా-534199.	08-12-2023	16-09-2025
	ఋణ మొత్తం	బకాయి మొత్తం
	రూ. 25,00,000/-	తేది.16-09-2025 నాటికి రూ.9,28,582/- [illegible]

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి సబ్ జిల్లా, [illegible] ఆర్.యస్.నెం.207/2బి లోని మొత్తం ఎ.1.81 సెంట్లలో ఎ.1.23 1/4 సెంట్లు లేదా 5966.3 చదరపు గజాలు విస్తీర్ణం గల మెట్ట భూమి మరియు ఆర్.నెం.212/11 లోని మొత్తం విస్తీర్ణంలో ఎ.1.27 సెంట్లు లోని ఎ.0.60 సెంట్ల విస్తీర్ణం [illegible] డోర్ నెం.7-62.
ఐటమ్ నెం.01 : ఆర్.యస్.207/2బి విస్తీర్ణం ఎ.1.23 1/4 సెంట్లు హద్దులు : [illegible]
ఐటమ్ నెం.02 : ఆర్.యస్. నెం.212/11 విస్తీర్ణంలో ఎ.0.50 సెంట్లు లేదా 2420 చదరపు గజాలు హద్దులు : [illegible]
[illegible] ఎ.0.25 1/4 సెంట్లు లేదా 1234.2 చదరపు గజాలు లేదా 1031.94 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ భూమి ఆర్.యస్.నెం.207/2, సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.207/2బి మరియు ఆర్.యస్.నెం.121/11లో కలవు. హద్దులు : తూర్పు : 20 [illegible] రోడ్, [illegible], ఉత్తరం : ఆర్ & బి రోడ్డు.

ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్మికులపై కూటమి కక్ష

- పని గంటలు పెంచుతూ నిర్ణయం
- బిల్లును ఆమోదించిన కూటమి పార్టీలు
- మండిపడుతున్న శ్రామికులు

పెంటపాడు: కార్మిక వర్గం అంతర్జాతీయంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చి, అదనంగా మరో రెండు గంటల పాటు పని చేసేలా అసెంబ్లీలో బిల్లు పాస్ చేసిన కూటమి ప్రభుత్వంపై కార్మికులు మండిపడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వక పోగా అదనంగా రెండు గంటల పాటు పని చేయించుకోవడం అంటే తమ శ్రమను దోచుకోవడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌లోని అంశాలను రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అమలు చేయడాన్ని ఖండిస్తున్నారు. ఏపీ అసెంబ్లీలో ఎన్డీఏ పార్టీలు అన్నీ కలిసి ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో పనిచేసే కార్మికుల పని గంటల పెంపును ఆమోదించడం దారుణమని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు కనీస వేతనాలు పెంచని ప్రభుత్వం. పని గంటలు పెంచడంతో భగ్గుమంటున్నారు. కార్మిక వర్గంపై కనీస చిత్తశుద్ధి ఉంటే బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నారు.


భవన నిర్మాణ కార్మికులు

ఓటీకి బైబై..

పరిశ్రమలు, దుకాణాల్లో ఇప్పటి వరకూ 8 గంటల పని విధానం అమల్లో ఉంది. కార్మికులు అదనంగా ఒకటి, రెండు గంటలు పనిచేస్తే వారికి ఓటీ ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదు. ఎందుకుంటే కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వలన కార్మికులు ప్రతి రోజూ అదనంగా మరో రెండు గంటలు పనిచేయాల్సి వస్తోంది. దీని వలన వ్యాపారవేత్తలకు లాభం ఉంటుంది. కానీ కార్మికులకు అదనంగా ఒక్క రూపాయి కూడా రాదు.

అధనపు పని..మహిళలకు భారం

మహిళలు అదనంగా మరో రెండు గంటలు పని చేయడం వలన రాత్రి సమయాల్లో ఇంటికి చేరాల్సి వస్తోంది. దీని వలన వారికి రవాణా సమస్యలు ఏర్పడతాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మహిళలకు రక్షణ కరువైంది. ఇక రాత్రి సమయాల్లో వారు ప్రయాణం చేయడం వలన పూర్తిగా రక్షణ లేని పరిస్థితి కలుగుతుంది.ఈ విపత్కర పరిస్థితుల్లో మహిళలకు రక్షణ కరువైంది. గూడెం నియోజకర్గంలో త్రిబుల్‌ఎఫ్ కర్మాగారంతో పాటు కుంచెనపల్లిలో రైస్‌మిల్లులు, గూడెం పట్టణంలో షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్, ఆస్పత్రులు, బట్టల షాపులు, నగల దుకాణాలు పలు షాపుల్లో కార్మికులు పనిచేస్తున్నారు. మొత్తం మీద 20 నుంచి 20వేల వరకు కార్మికులు పనిచేస్తున్నట్లు ఒక అంచనా. ఇప్పటి వరకు మూడు షిఫ్టులుగా పనిచేసేవారు. ప్రస్తుతం అవి రెండు షిఫ్టులుగా పరిమితమవుతాయి. గూడెం నియోజకవర్గంలో ప్రధానంగా దర్శిపర్రు, ఆకుతీగపాడు, జట్లపాలెం తదితర గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు అధికంగా ఉన్నారు. గ్రామానికి దూరంగా ఎక్కడో పది గంటలు పనిచేసి వచ్చే వీరు ఇంటివెళ్లే సమయం ఆలస్యమవుతుంది. ప్రధానంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూటమి ప్రభుత్వం గుర్తించాలి. ఈ శ్రమ దోపీడిని అరికట్టాలి.

పని భారం తగ్గించాలి



కార్మికులకు 8గంటలు పనిచేయడమే భారంగా మారింది. ఈ తరుణంలో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పది గంటలు పెంచడం వల్ల యజమానులకు లాభమే అయినప్పటికీ కార్మికులకు మాత్రం తీవ్ర నష్టం. పారిశ్రామిక అవసరాల కోసం 12గంటల పాటు పనిచేయించుకోవచ్చనే వేసులుబాటును బిల్లులో పెట్టి దానిని కూడా ఆమోదించడం దారుణం. కార్మికులకు ఇది ప్రతికూల వాతావరణంలో కనిపించే అవకాశం ఉంది.

కళింగ లక్ష్మణరావు, సీపీఎం నాయకులు, పెంటపాడు

కలాం జయంతి


బాలికోన్నత పాఠశాలలో కలాం జయంతి

తాడేపల్లిగూడెం: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి బుధవారం నిర్వహించారు. క్షిపణి సాంకేతిక అభివృద్ధిలో కలాం కీలక పాత్ర పోషించారని పేరిచర్ల మురళీకృష్ణంరాజు, ఇంద్రవాణీలు అన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాష్‌డేను పురస్కరించుకొని, విద్యార్థులకు చేతుల శుభ్రత ప్రాధాన్యత గురించి వివరించారు.

విద్యార్థులు కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

తణుకు అర్బన్: తణుకు మండలం తేతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట సూర్య వెంకట విశ్వేశ్వర ప్రసాద్ కలాం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం స్వయంకృషితో రాష్ట్రపతి స్థాయికి చేరుకున్నారని, క్షిపణి పితామహునిగా, భారతరత్నగా గుర్తించబడ్డారని, నీతి నిజాయితీలకు, దేశభక్తికి మరో రూపం అని, విద్యార్థులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. నేటి మీ సంతకం రేపటి ఆటోగ్రాఫ్ స్థాయికి ఎదిగాలన్న కలాం సూక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బీఎం గోపాలరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కార్యదర్శి జె. రాజకుమారి, జి. సుధారాణి, పి. గంగా భవాని, మారుతీ రామ్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, మాధవి లక్ష్మి, స్వతంత్ర భారతి, పుష్ప వల్లి, పావని, సూర్య చంద్ర కుమారి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


తేతలిలో అబ్దుల్ కలాం సూక్తులను కరపత్రాల రూపంలో చూపుతున్న విద్యార్థులు

సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం: రాష్ట్రంలో వివిధ మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లు, నగర పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నవంబరు మూడున తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయుసీ నాయకులు బుధవారం వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. మునిసిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ భవన్ వద్ద గాంధీ విగ్రహానికి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాల నుంచి మరణించిన కార్మికుల కుటుంబాలలోని వారికి అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల చేయాలన్నారు. 12వ పీఆర్‌సీని ప్రభుత్వం ప్రకటించి, మధ్యంతర భృతిని 30 శాతం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓవి.రాజు,ఎం.హరీష్, తాడికొండ వాసు, కళింగ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రీ సర్వేపై వార్డు సభలు

తాడేపల్లిగూడెం: ఏపీ రీసర్వే ప్రాజెక్టు కింద చేపట్టే రీ సర్వేలో భాగంగా మునిసిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో వార్డు సభలు నిర్వహించనున్నట్టు కమిషనర్ ఎం.ఏసుబాబు బుధవారం తెలిపారు. ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములను ఈ సభలు నిర్వహిస్తారు. రికార్డుల్లో పేర్లు నమోదు అయ్యింది లేనిది ఈ వార్డు సభల్లో యజమానులు పరిశీలన చేసుకోవచ్చన్నారు. శుక్రవారం, శనివారం వార్డు సచివాలయాల వద్ద జరిగే సభలకు దస్తావేజులు, ఆధార్, ఫోటోలు ఇవ్వని వారు హాజరై వాటిని ఇవ్వాలన్నారు. మార్పులు, చేర్పులు ఉంటే వాటి వివరాలు చెబుతారన్నారు. వార్డు సభల పర్యవేక్షణకు మునిసిపల్ అధికార్లు నోడల్ అధికారులుగా పనిచేస్తారన్నారు.

బాణసంచా దుకాణాలపై అధికారుల అజమాయిషీ ఉందా?

యథేచ్ఛగా నిబంధనలు తుంగలోకి

తాడేపల్లిగూడెం: దీపావళి అంటే వెలుగులు విరజిమ్మే పండుగ. అజాగ్రత్త వల్ల ఏదైనా సంఘటన జరిగితే చాలా జీవితాలు చీకట్లోకి వెళతాయి. గడచిన కొంత కాలంగా జిల్లాలో జరిగిన పేలుడు ఘటనలు ఈ చేదు నిజాన్ని చెప్పకనే చెప్పాయి. గత ఏడాది కడియద్దలో జరిగిన ఘటన నేపథ్యంలో జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రాలకు అనుమతులను నిషేధించారు. ఈ ఏడాది తయారీ కేంద్రాలకు జిల్లాలో అనుమతి లభిస్తుందని ఆశించారు. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన బాణాసంచా పేలుడు ఘటన నేపథ్యంలో తయారీ కేంద్రాలకు బ్రేక్ పడింది. అయినా రహస్య ప్రాంతాల్లో అధికారుల కళ్లు కప్పి జువ్వలు, కుండ చిచ్చుబుడ్డులు వంటివి తయారు చేస్తూనే ఉన్నారు. అధికారుల నిఘా అంతంత మాత్రంగానే ఉన్నట్టు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను బట్టి అర్థమవుతోంది. విశాఖ లైసెన్సులు రెండు ఉండగా, మరో ఎనిమిది మంది వ్యాపారులకు గుత్త వ్యాపారానికి అనుమతులు వచ్చాయి. ఈ వ్యాపారాలు అన్నీ కోడేరు నల్లజర్ల రోడ్డులో ఉండటం విశేషం. దరఖాస్తులు , అనుమతులు, ఎన్‌ఓసీల దగ్గర నుంచి శాఖల మధ్య సమన్వయ లోపం, ఇక్కడ ప్రస్ఫుటంగా కనిపించింది. లైసెన్సు దారుల సమాచారం మీడియాకు ఇవ్వడంలో అధికారులు సినిమా చూపించారు. పరిమితులకు మించి రహస్య గోదాముల్లో బాణ సంచా నిల్వలు ఉన్నట్టు ప్రచారం ఉంది. వీటిపై రెవెన్యూ, అగ్నిమాపక, పోలీసు యంత్రాంగం సమన్వయంతో ప్రత్యేక దృష్టి దారిస్తే లొసుగులు బయట పడతాయని అంటున్నారు.


వివాదానికి కారణమైన బాణాసంచా దుకాణం

తాత్కాలిక లైసెన్సుతో గుత్త వ్యాపారం

శైలజా క్రాకర్స్ పేరిట రెండు సంవత్సరాల కిందట కేఎన్‌రోడ్డులో కనకదుర్గ గుడి సమీపంలో బాణ సంచా గుత్త వ్యాపారం సాగేది. దుకాణం నిర్వాహకులు 2024కు ముందు దివంగతులు కావడంతో, 2024 దీపావళి సీజన్‌లో లీగల్ హైర్ సర్టిఫికెట్ ప్రామాణికంగా సదరు యజమాని ధర్మపత్ని గుత్త వ్యాపార లైసెన్సు కోసం దరఖాస్తు దాఖలు చేసింది. అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో డోర్ నంబర్ వ్యత్యాసం రావడంతో, గుత్త వ్యాపార లైసెన్సు రాలేదు. రెవెన్యూ కార్యాలయంలో చక్రం తిప్పుతున్నారన్న పేరును అప్పట్లో గాంచిన ఒక వీఆర్‌ఓ తాత్కాలిక లైసెన్సు పేరిట గుత్త వ్యాపారం సదరు దరఖాస్తు దారుడు చేసుకొనే విధంగా చక్రం తిప్పడం గత దీపావళి సమయంలో వివాదస్పదమైంది. తిరిగి అదే శైలజా క్రాకర్స్ పేరిట దరఖాస్తు క్లియరెన్సు రాకుండానే బుధవారం గుత్త వ్యాపారం చేయడానికి కేఎన్‌రోడ్డులో ఈ వ్యాపారానికి బినామీగా ఉన్న ఒక వ్యక్తి దుకాణం తెరిచారు. ఇది వివాదాస్పదమైంది. దుకాణం తెరవండి పోలీసులు ఏం చేయలేరు అని కూటమి నాయకుడి బంధువుగా చెప్పుకొనే ఒక వ్యక్తి ఈ వ్యాపారికి ధీమా ఇచ్చినట్టు ప్రచారం ఉంది. దీనిపై వివరణ కోసం ప్రయత్నించగా అగ్నిమాపక అధికారి మురళీ కొండబాబు ఒక రకమైన సమాధానం చెప్పారు. పోలీసుల అనుమతి వచ్చిందని ఆయన చెప్పారు. తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ వివరణ ఇస్తూ లీగల్ హైర్ సర్టిఫికెట్ ఆధారంగా డోర్ నంబరు మార్చి ఆర్‌డీఓ కార్యాలయానికి పంపించామన్నారు. అయ్యితే గుత్త వ్యాపారానికి బుధవారం అనుమతి రాకపోయినా, వ్యాపారం ప్రారంభించడానికి అనుమతిరాని దుకాణ యజమాని ప్రయత్నించడం విమర్శలకు తావిస్తోంది. వాస్తవంగా గూడెంలో గుత్త వ్యాపారం చేయడానికి ఎనిమిది మందికి మాత్రమే లైసెన్సు ఇచ్చారు. వీరిలో ఇద్దరికి బాణాసంచా తయారీ నేపథ్యంలో పేలుడు ఘటనలకు బాధ్యులైన వారు ఉన్నారు. ఒక లైసెన్సు దారుడు విజయవాడలో బాణ సంచా ఉల్లి పాయల బాంబులు పేలిన ఘటనలో జైలు శిక్ష అనుభవించిన చరిత్ర కలిగిన వారు ఉన్నారు. వీటి ఆధారంగా వీరి వ్యాపారాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి, ఉపద్రవాలు కలుగకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అంటున్నారు.

చేతులు పరిశుభ్రతతో ఆరోగ్యం


పెదతాడేపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


ఇరగవరం జెడ్పీ హైస్కూల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరి చేరవని ఎంపీడీవో వి.చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండలంలోని పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ చేతులు అపరిశుభ్రంగా ఉండటం వల్ల నోటిలోకి క్రిములు చేరి వ్యాధులను కలుగజేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.రవిచంద్ర, ఎంఆర్‌సీ రవికిరణ్, జేఏబీసీ రఘు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అయ్యప్ప, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

ఇరగవరం: మండలంలోని ఇరగవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మన చేతులు మన భవిష్యత్ అనే నినాదంతో జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఆరోగ్య నియమాలు పాటించడం ద్వారా వ్యాధుల దరిచేరవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శ, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పెంటపాడు: చేతుల శుభ్రత ద్వారా అంటు వ్యాధులు రావని పరిమెళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కాంతిశ్రీ, గ్రామ కార్యదర్శి నాగదేవిలు పేర్కొన్నారు. బుధవారం పెంటపాడు మండలం పరిమెళ్ల హైస్కూల్‌లో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పించారు.

వృద్ధుడిని గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

అత్తిలి: మండలంలో కొమ్మర గ్రామానికి చెందిన పిట్ట రాజారత్నం అనే వృద్ధుడిని గాయపరిచిన కేసులో మనుమరాలు భర్త పిట్టా హరీష్‌పై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. రాజారత్నం మనుమరాలకు, భర్త హరీష్‌కు మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనమరాలు తాత ఇంటి వద్దనే ఉంటోంది. ఈనెల 11న రాత్రి మనుమరాలు చర్చికి వెళ్లి వస్తుండగా నిందితుడు హరీష్ భార్యను తిట్టటంతో పాటు రాజారత్నం ఇంటికి వచ్చి కొట్టి గాయపర్చాడు. గాయాల పాలైన రాజారత్నంను నాలుగో కుమార్తె తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఆసుపత్రినుంచి వచ్చిన సమాచారం మేరకు హరీష్ పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్ చెప్పారు.

బోధనేతర పనులు చేయలేం

తణుకు అర్బన్: మితిమీరిన బోధనేతర కార్యక్రమాల కారణంగా బోధనా సమయం హరించుకుపోతుందని, ఉపాధ్యాయులు బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని ఫ్యాప్టో (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తణుకు డీవైఈవో మురళి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. పలు దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినా ఏమాత్రం పట్టించుకోనందున ఈనెల 7న విజయవాడ ధర్నాచౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో బోధనేతర పనులను ఈనెల 10 నుంచి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసినట్లు యూటీఎఫ్ జిల్లా సెక్రటరీ టి.జయకుమార్ అన్నారు. ఇకపై ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరుతోపాటు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పనులు, మూల్యాంకానికి సంబంధించి పరీక్షల నిర్వహణ చేస్తామని, గూగుల్ షీట్స్ నింపడం, విద్యాశక్తి, జీఎస్‌టీ 2.0 వంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్.కర్నేలు, రామ్మోహన్, హరికృష్ణ, వెంకటరాజు, రామాయణ శ్రీనివాస్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

తేతలిలో రచ్చబండ


తేతలిలో రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: తేతలిలో కోటి సంతకాల సేకరణలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం రాత్రి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాజీ మంత్రి కారుమూరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్షుడు పెనుమర్తి వెంకటరామన్న, భూపతిరాజు రామకృష్ణంరాజు, సరెళ్ల వీరతాత, దారం శ్రీను, మానేపల్లి సంపతరావు, వీరవల్లి సత్యానారాయణ, వలవల కిషోర్, తేతలి గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అత్తిలిలో రచ్చబండ కార్యక్రమం

అత్తిలి: మండలంలో పాలి, కె సముద్రపుగట్టు, అత్తిలిపెదపేట గ్రామాల్లో గురువారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను, ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ కార్యక్రమం ద్వారా సంతకాల సేకరణ జరుగుతుందని, పార్టీనాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

కుట్టుమెషీన్ అందజేత


బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు కుట్టు మెషీన్‌ను అందజేస్తున్న దృశ్యం

అత్తిలి: విద్యార్థులు విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలపై అభిరుచి కలిగి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భరణీ కుమార్ అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎంఎస్ఎం కృష్ణారెడ్డి విద్యార్థినుల కుట్టుపని నేర్చుకునేందుకు రూ. 7,200ల విలువగల కుట్టుమెషీన్‌ను పాఠశాలకు బహూకరించారు. కుట్టుమెషీన్‌ను బహూకరించిన ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డిని పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌కు సత్కారం


మెట్ట ఉప్పరగూడెంలో కొల్లి రాజశేఖర్‌ను అభినందిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మెట్ట ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి రాజశేఖర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం ఆయనను తణుకు ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీలకు సమన్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యూటీఎఫ్ కార్యదర్శి కొడమంచిలి కిరణ్‌కుమార్, యార్లగడ్డ దాసు, దాట్ల రమేష్, నూతంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

తణుకు అర్బన్: తణుకు ఆర్యవైశ్య సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం రాత్రి తణుకు ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘ బలోపేతంతో పాటు సభ్యుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా మాజేటి హనుమత్ ప్రసాద్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా గాదె వెంకట రామఫణి, కార్యదర్శిగా చవ్వా శ్రీరామచంద్ర శ్రీనివాసరాజా, కోశాధికారిగా సాలను వెంకట సత్య రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా అత్యం వెంకటరత్నం (చంటి), గూడూరి వెంకట సూర్యరామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా మాజేటి కాశీ విశ్వేశ్వరరావు, గమిని వెంకట రామ హనుమత్‌రావు, సహాయ కోశాధికారిగా గుడిమెట్ల రాజేశ్వరరావు, అకౌంట్స్ అడ్వయిజర్ కంచర్ల సూర్యం, పీఆర్‌వోలు పాబోలు రామకృష్ణ, బలభద్ర పాపారావు, 23 మంది సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా కార్యదర్శి కె.రఘురాములు, సంఘ పెద్దలు గమిని రాజా, నూలి సత్యనారాయణమూర్తి, మాజేటి ప్రకాష్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

కారుమూరిని కలిసిన కొట్టు నాగేంద్ర


తణుకులో మాజీ మంత్రి కారుమూరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొట్టు నాగేంద్ర

తణుకు అర్బన్: మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ సెక్రటరీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు కొట్టు నాగేంద్ర వెంకట్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే నూతనంగా పార్టీ పదవులు అందుకున్న నాగేంద్ర బుధవారం తణుకులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాజీ మంత్రి కారుమూరిని కలిసి పలు విషయాలపై చర్చించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో మీకు బాధ్యతలు అప్పగించారని కారుమూరి ప్రశంసించారు.

గుంతలు పూడ్చించిన మునిసిపల్ అధికారులు


సజ్జాపురంలోని గుంతలు పూడుస్తున్న దృశ్యం

సాక్షి స్పందన

తణుకు అర్బన్: రోడ్ల అభివృద్ధి ఎప్పుడు సారూ అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో ఈనెల 7వ తేదీన ప్రచురితమైన కథనానికి మునిసిపల్ అధికారులు స్పందించారు. పత్రికలో వచ్చిన ప్రకారం గుంతలను తారు, మెటల్‌తో ప్యాచ్‌వర్కు పనులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


150 మందికి కంటి పరీక్షలు

పెంటపాడు: మండలంలోని మీనవిల్లూరు గ్రామంలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు చేశారు. 25 మందికి కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు, దైవసేవకులు దొంగ రామకృష్ణ, పాస్టర్ డి. మహేష్ పాల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వరల్డ్ ఫుడ్ డే శుభాకాంక్షలు
ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా స్వీట్ ప్రియులందరికీ వరల్డ్ ఫుడ్ డే శుభాకాంక్షలు
తాపేశ్వరం వారి శ్రీ భక్తాంజనేయ
సాయిరామ్ ఫుడ్స్
అమ్మచేతి కమ్మదనం
ఆంధ్రా పిండి వంటలు | బేకరి | ఐస్‌క్రీమ్ పార్లర్
నందిబొమ్మ సెంటర్, కె.ఎన్.రోడ్, తాడేపల్లిగూడెం-1
ఫోన్: 08818-226069, సెల్: 94414 91234, 94414 81234

వరల్డ్ ఫుడ్ డే శుభాకాంక్షలు
గీతా కేఫ్ | సిరాజ్ బిర్యాని
రెస్టారెంట్
ఇండియన్ - చైనీస్ - తందూరి - షవర్మ - నాన్‌వెజ్ టిఫిన్స్ - మొక్‌టైల్స్
98480 35898, 93983 49979

ప్రపంచ ఆహార దినోత్సవ శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, తాడేపల్లిగూడెం హోటల్స్ యాజమాన్యానికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ ప్రపంచ ఆహార దినోత్సవ శుభాకాంక్షలు



పవన్ మెస్
ప్రొ॥ వేగి శ్రీనివాసరావు
హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు
తాడేపల్లిగూడెం, సెల్: 98480 27209, 82477 83997

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం | తణుకు
90102 23729
90100 68395
90100 51493
Office mail : tpgadvt@gmail.com